

# కన్యత్వాన్ని వేలం వేస్తున్న అమ్మాయి

కాలిఫోర్నియాకు చెందిన ఈ ఇరవై రెండేళ్ళ అమ్మాయి తన కన్యత్వాన్ని బహిరంగంగా వేలానికి పెట్టింది. ఈ వేలం వల్ల వచ్చిన ఆదాయాన్ని ఆమె తన చదువుకు ఖర్చు చేస్తుందట. ఈమె నటాలీ డిలాన్ అనే మారు పేరుతో మొదట 'ఇ-బే' వెబ్‌సైటులో తన వేలాన్ని ప్రకటించింది. కాని విమర్శల తాకిడి తట్టుకోలేక 'ఇ-బే' ఆమె పేరు తొలగించింది. ఇప్పుడు నెవడా ప్రాంతంలోని 'మూన్‌లైట్ బన్నీ రాంచ్' అనే వేశ్యా గృహం ఈ వేలాన్ని స్పాన్సర్ చేస్తుంది. ఈ నిర్ణయం పట్ల తనకు ఎలాంటి నైతిక సంఘర్షణా లేదని ఆమె చెప్తోంది.



''నాకు దీని వల్ల ఎలాంటి ఇబ్బందీ లేదు. నా కన్యత్వాన్ని వేలానికి పెట్టడం నా సమస్యలన్నింటినీ తీర్చేస్తుందని చెప్పను. కాని నాకు కాస్త ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తుంది. దీనివల్ల ఉత్పన్నమయ్యే వివాదాలన్నింటికీ నేను సిద్ధమే! మనం ఓ పెట్టుబడిదారీ సమాజంలో నివసిస్తున్నాం. ఇప్పుడు నేను నా కన్యత్వాన్ని పెట్టుబడిగా ఉపయోగించదల్చుకుంటే దానికి అభ్యంతరం ఏముంది?'' అని ప్రశ్నిస్తోందామె. ఆమె ఇప్పటికే బాచిలర్స్ డిగ్రీ పూర్తి చేసింది. మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ఉంది. దానికయ్యే ఖర్చులకు ఈ ధనం ఉపయోగపడుతుందని ఆమె ఆలోచన, ''సుమారు ఒక మిలియన్ డాలర్లు వస్తాయని నేననుకుంటున్నాను,'' అని అంచనా వేసింది. అయితే ఇంటర్నెట్లో ఈ విషయంపై వివాదాలు చెలరేగుతున్నాయి. దీనికి పడుపు వృత్తికీ తేడా ఏంటని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. దీన్ని స్పాన్సర్ చేస్తున్న వేశ్యా గృహపు యజమాని డెన్నిస్ హాఫ్ మాత్రం, ''ఇది చాలా అద్భుతమైన ఐడియా! ముక్కూ మొహం తెలియని వాడెవడితోనో టయోటా కారు వెనక సీట్లో కన్యత్వాన్ని కోల్పోయే బదులు, దాన్ని ఇలా చదువుకు ఉపయోగించుకోవడం మంచిది కాదా?'' అని ప్రశ్నిస్తున్నాడు.

## 'సరసి'కత

వైశంపాయనుడి కాలనీలో అందరికీ నీళ్ళకి కరువొచ్చింది. వర్షాలు పడక బావి పూర్తిగా ఎండిపోయింది. కాలనీలో ఇద్దరు ముగ్గురు ఇళ్ళ వాళ్లు కలిసి వాటర్ ట్యాంకర్ తెప్పించుకొని వారానికి సరిపడా నీళ్లు పోయించుకుంటున్నారు.

ఇంట్లో నీటి చుక్క లేదని భార్య సుబ్బాయమ్మగారు గోల పెట్టేసరికి వాటర్ ట్యాంకర్ తెప్పించాడు వైశంపాయనుడు. నీటి ఎద్దడి వస్తుందని ముందుగానే వూహించాడో ఏమో గాని పెద్ద సంపు కట్టించి వుంచాడాయన ఇల్లు కట్టేటప్పుడే.

ట్యాంకర్ రాగానే దాన్లోకి నీళ్లు వొంపిస్తూ, ఆ టైములో పైన ఓవర్ హెడ్ ట్యాంకులోకి మోటారుతో నీళ్లు తోడించాడు. పై ట్యాంకు నిండిపోయింది. కింద సంపు నిండిపోయింది. ఇంట్లో బిందెలు, డ్రమ్ములు, గిన్నెలూ, చెంబులూ అన్నీ నిండిపోయాయి. గ్లాసుల్లోనూ, కప్పుల్లోనూ, చెంచాల్లోనూ నింపేసి ఇద్దరూ కడుపు నిండా నీళ్లు తాగేసినా కూడా ఇంకా ట్యాంకులో నీళ్లు ఉన్నాయి.

# జలాశ




''ఇంకా రెండు డ్రమ్ముల నీళ్లుంటాయి సార్'' అన్నాడు ట్యాంకరు వాడు.

అప్పటికే పక్కింటి వాళ్లు, ఎదురింటి వాళ్లు గోడల మీద బిందెలు పట్టుకుని ఆశగా చూస్తున్నారు. నీళ్లేమన్నా మిగిల్తే వైశంపాయనుడు ధర్మం చేస్తాడేమోనని. ''పోనీ ఆ మిగిలిన నీళ్లని వాళ్లకి వదలకూడదా ఏం చేసుకుంటాం?'' అంది సుబ్బాయమ్మగారు. ''లక్ వీల్లేదు'' అన్నాడు వైశంపాయనుడు మండిపడుతూ.

చుట్టుపక్కల వాళ్ల మీద అతగాడికి పీకల దాకా కోపం పవుంది. ఒకళ్లు సత్యనారాయణ వ్రతం చేసుకుని తనని భోజనానికి పిలవలేదు. ఇంకొకళ్లు పెళ్లిలో రిటర్న్ గిఫ్ట్ ఇవ్వలేదు. మరొకళ్లు తమ ఇంట్లో వున్న అద్దె వాళ్లకి రెండేళ్లయినా అద్దె పెంచలేదు. ఇంకొకళ్లు ఏ బాధ లేకుండా సుఖంగా వుంటున్నారు. ఇలాంటి మనుషులకా తను సాయం చేయడం? నెవర్! అనుకున్నాడు.

చివరికి, వృధాగా ఇంకిపోతాయని, ఉపయోగం వుండదని, అందరూ ఎంత మొత్తుకుని చెప్పినా వినిపించుకోకుండా ట్యాంకరులో మిగిలిన ఆ నీళ్లని 'ఎండిపోయిన బావి'లో పోయించేశాడు.

*